
సాక్షి పల్నాడు

ఆదివారం । 17 । సెప్టెంబర్ । 2023



హుండీ లెక్కింపు

తాడేపల్లిరూరల్ : దుగ్గిరాల మండలం పెదకొం డూరులో శ్రీ కనకపుట్లమ్మ ఆలయ హుండీ లెక్కింపు శనివారం జరిగింది. రూ.4 లక్షల 89 వేల ఆదాయం వచ్చింది.



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద శనివారం 2,618 క్యూసెక్కులు విడుదల చేశారు. హై లెవల్ కాలువకు 136 క్యూసెక్కులు వదిలారు.



నేడు వడ్లమూడికి డిప్యూటీ సీఎం

చేబ్రోలు : వడ్లమూడిలో నిర్మించిన వైఎస్సార్ పాడిఖానా భవనాన్ని ఆదివారం ప్రారంభించను న్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం అంజాద్ బాషా ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు.

ప్రతిమదీ మురిసేలా..

చిట్టి చేతుల్లో మట్టి గణపతులు | నరసరావుపేట ప్రకాష్‌నగర్ సీబీఐటీ స్కూల్‌లో ప్రతిమల తయారీ

- సాక్షి మీడియా, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణ
- పర్యావరణ పరిరక్షణ కోసమే మహత్తర కార్యక్రమం

నరసరావుపేట ఈస్ట్: సాక్షి మీడియా గ్రూప్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త నిర్వహణలో శనివారం నరసరావుపేట ప్రకాష్‌నగర్ 60 అడుగుల రోడ్డులోని సీబీఐటీ స్కూల్లో నిర్వహించిన చిన్నారుల చేతుల్లో మట్టి గణపతి కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. భారీగా విద్యార్థులు తరలివచ్చారు. ఉచిత శిక్షణలో మట్టి గణపతులను తయారు చేసి అందరినీ మంత్రముగ్ధులను చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డెప్యూటీ డీఈఓ వేణుగోపాలరావు మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే రసాయన విగ్రహాలను పూజకు ఉపయోగించొద్దని సూచించారు. మట్టి విగ్రహాల ప్రాధాన్యాన్ని తెలియజేస్తూ 'సాక్షి మీడియా గ్రూప్' ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. చిన్నారులు పాఠశాల దశ నుంచే పర్యావరణంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సీబీఐటీ స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పి.యోగిరెడ్డి, డైరెక్టర్ జి.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మట్టి గణపతి ఉచిత శిక్షణ శిబిరంలో తమను భాగస్వాములను చేయటం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు ఇంటికి వెళ్లిన తరువాత మట్టి గణపతి ప్రాధాన్యాన్ని తమ తల్లిదండ్రులకు తెలియజేసి, కాలుష్య రహిత వినాయకుడిని పూజించి పండుగను ఆనందంగా జరుపుకోవాలని చెప్పారు.

ఉత్సాహంగా ప్రతిమల తయారీ

మట్టి విగ్రహాల తయారీ శిక్షణ శిబిరంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలుత సీబీఐటీ స్కూల్ సెక్రటరీ పి.యోగిరెడ్డి, డైరెక్టర్ రామచంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ జి.కామేశ్వరి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. సాక్షి అందించిన బంక మన్నుతో టీవీలో ప్రసారమైన తయారీ విధానాన్ని చూస్తూ చిన్నారులు తమ చిట్టి చేతులతో గణనాథుని విగ్రహాలను తయారు చేశారు.



మట్టి గణపతి శిక్షణకు భారీగా తరలివచ్చిన విద్యార్థులు తయారీలో నిమగ్నమైన దృశ్యం



విజేతలతో డెప్యూటీ డీఈఓ వేణుగోపాలరావు, పాఠశాల యాజమాన్య ప్రతినిధులు యోగిరెడ్డి, రామచంద్రారెడ్డి

District sponsor

SAKSHI | SAKSHI DIGITAL MEDIA GROUP | VIVA THE SCHOOL BY VVIT | ఆంధ్రప్రదేశ్ ANDHRA PRADESH AP Pollution Control Board

విజేతలు వీరే..

మట్టి గణపతి శిక్షణ, తయారీ పోటీలో వివిధ పాఠశాలల నుంచి దాదాపు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ ఆకృతుల్లో గణపతి ప్రతిమలు తయారు చేశారు. వీరిలో ప్రథమ బహుమతి ఎ.శాయి కృష్యాంత్‌రెడ్డి (సీబీఐటీ స్కూల్), ద్వితీయ బహుమతి బి.ప్రేమ్‌చరణ్ (సీబీఐటీ స్కూల్), తృతీయ బహుమతి పి.అవని (ఆక్లాండ్ స్కూల్) సాధించారు. ప్రోత్సాహక బహుమతులను ఎ.కోమలి, జి.తేజ నరేంద్రరెడ్డి, భవ్యశ్రీ, బాల యష్విన్ (సీబీఐటీ), వై.షణ్ముఖవల్లి (భాష్యం స్కూల్), సహస్ర (శ్రీచైతన్య స్కూల్), ఎం.కార్తికేయ (ఆక్లాండ్ స్కూల్) సాధించారు. న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు వి.శ్రీహరిప్రసాద్, డి.రవీంద్ర, జి.కామేశ్వరి వ్యవహరించారు.

సృజనాత్మకత పెరుగుతుంది



సాక్షి మీడియా గ్రూప్, ఏపీ కాలుష్య నియంత్రణ మండలి చేపట్టిన మట్టి గణపతి తయారీ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుంది. మట్టితో విగ్రహాల తయారీ వలన విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుంది. ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని పూజించాలి.

– పి.యోగిరెడ్డి, కార్యదర్శి, సీబీఐటీ స్కూల్

ఆనందంగా ఉంది



మట్టితో వినాయకుడిని నా చేతులతో తయారు చేయటం.. దానికి బహుమతి రావటం ఆనందంగా ఉంది. చవితి పూజలో నేను గణపతిని మట్టితో తయారు చేసుకొని పూజిస్తాను. నా స్నేహితులందరికీ మట్టి గణపతిని పూజించమని చెబుతాను.

– ఎ.శాయికృష్యాంత్‌రెడ్డి ప్రథమ బహుమతి విజేత

అందరికీ చెబుతా



పర్యావరణ హితం కోసం మట్టి గణపతిని పూజించాలని అందరికీ చెబుతాను. ఇటువంటి ప్రతిమల తయారీ కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో పెడితే బాగుంటుంది. సాక్షి మీడియాకు ధన్యవాదాలు.

– పి.అవని, తృతీయ బహుమతి విజేత

మట్టి గణపతినే పూజించాలి



ప్రతి ఒక్కరూ మట్టితో తయారు చేసిన గణేష్ విగ్రహాలనే పూజించాలి. ఇందుకు సాక్షి మీడియా కార్యక్రమం చేపట్టడం ఆనందంగా ఉంది. నేను ప్రతిమ తయారు చేసి రెండో బహుమతి పొందాను. ఇకపై ఏటా మట్టి ప్రతిమలనే పూజిస్తాను. అందరికీ వాటినే పూజించాలని చెబుతాను. నా వంతుగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తాను. రసాయనాలు లేని సహజసిద్ధ రంగులతో తయారు చేసిన విగ్రహాలు అయితే బాగుంటాయి.

– బి.ప్రేమ్ చరణ్, ద్వితీయ బహుమతి విజేత

న్యూస్‌రీల్

నేడు మెగా సెల్ఫీ క్యాంపు




నెహ్రూనగర్(గుంటూరు ఈస్ట్): ఇండియన్ స్వచ్ఛ లీగ్ 2.0లో భాగంగా ఆదివారం 3 వేల మందితో మెగా సెల్ఫీ క్యాంప్ నిర్వహిస్తున్నామని, క్యాంప్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి కోరారు. శనివారం బీఆర్ స్టేడియంలో స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో భాగంగా ఇండియన్ స్వచ్ఛ లీగ్ 2.0 మెగా సెల్ఫీ క్యాంప్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఇండియన్ స్వచ్ఛ లీగ్ 2.0లో నగరంలోని విద్యార్థులు, యువత గత రెండు రోజుల నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్నారని, ఆదివారం బీఆర్ స్టేడియంలో 3 వేల మందితో మెగా సెల్ఫీ క్యాంప్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మెగా క్యాంప్ జరిగే స్టేడియం పరిసర ప్రాంతాల్లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలని ఎంహెచ్‌ఓని, తాగునీటి సదుపాయం కల్పించాలని ఎస్ఈని ఆదేశించారు. ఇండియన్ స్వచ్ఛ లీగ్ 2.0లో భారీగా ప్రజలు పాల్గొని, తమ ఫోన్ ద్వారా సెల్ఫీ తీసి యాప్‌లో అప్ లోడ్ చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం నిర్వహించే గుంటూరు నగరానికి మరోసారి జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని వెల్లడించారు.

ఎన్‌ఎంఎంఎస్ దరఖాస్తు గడువు పెంపు

నరసరావుపేట ఈస్ట్: జాతీయ ప్రతిభ అన్వేషణ స్కాలర్‌షిప్ (ఎన్‌ఎంఎంఎస్) పరీక్షకు ఈనెల 25వ తేదీ వరకు గడువు పొడిగించినట్టు ఇన్‌చార్జి డీఈఓ ఎం.వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షను డిసెంబర్ 3న రాష్ట్రంలోని అన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రాలలో నిర్వహిస్తారని పేర్కొన్నారు. అన్ని యాజమాన్యాలలోని పాఠశాలల్లో 8వ తరగతి చదువుతూ, కుటుంబ వార్షిక ఆదాయం రూ.3.50 లక్షల లోపు ఉన్న విద్యార్థులు పరీక్ష రాసేందుకు అర్హులని తెలిపారు. పరీక్ష రుసుం ఓసీ, బీసీ విద్యార్థులకు రూ.100లు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.50లు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

రేపు 'స్పందన'కు విరామం



బాపట్ల : వినాయక చవితి సందర్భంగా సోమవారం ప్రభుత్వ సెలవు కావడంతో స్పందన కార్యక్రమం తాత్కాలికంగా నిలుపుదల చేశామని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీలు ఇవ్వడానికి సోమవారం రోజున కలెక్టరేట్‌కు ఎవరూ రావద్దన్నారు. జిల్లా ప్రజలంతా ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

ఐకమత్యమే బలహీనవర్గాల శక్తి

వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

పిడుగురాళ్ల: బలహీనవర్గాల హక్కుల సాధనకే ఐక్యవేదిక పని చేస్తోందని, బీసీలకు తాను అండగా ఉన్నానని వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి చెప్పారు. పట్టణంలోని శ్రీసత్యసాయి కల్యాణ మండపంలో పల్నాడు జిల్లా బలహీనవర్గాల ఐక్యవేదిక నూతన కార్యవర్గ సమావేశానికి కృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఐక్యవేదిక ఏ ఒక్క పార్టీనో, ఏ నాయకుడినో విమర్శించటం కోసం కాదని, బలహీన వర్గాల హక్కులను సాధించుకునేందుకు మాత్రమే ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఎందరో బీసీలు ఉన్నత పదవులు అధిరోహిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఎదిగిన వారు తమ వర్గాల్లో దిగువనున్న వారి సంక్షేమానికి కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బలహీనవర్గాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని చెప్పారు. దాచేపల్లి గ్రామంలో జ్యోతిరావుపూలే విగ్రహం ఏర్పాటు, పిడుగురాళ్ల పట్టణంలో జ్యోతిరావుపూలే, అంబేడ్కర్, చాకలి ఐలమ్మ విగ్రహాల ఏర్పాటు ఆనందంగా ఉందని వివరించారు. అంతకు ముందు ఐక్యవేదిక నేతలు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ముశ్య వెంకటేశ్వర్లు, గద్దల వేదమణి, షేక్ షరీఫ్, రామాంజనేయులు, లాల్‌బాషా, భూషణం చెన్నయ్య, పిడతల అజయ్, వీరయ్య, కొక్కెర కొండలు, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి

తల్లిదండ్రుల చెంతకు దుర్గి మోడల్ స్కూల్ విద్యార్థులు

దుర్గి: తప్పిపోయిన దుర్గి మోడల్ స్కూల్ విద్యార్థుల ఆచూకీని సకాలంలో గుర్తించి వారి తల్లిదండ్రులకు పోలీసులు శనివారం అప్పగించారు. కారంపూడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దార్ల జయకుమార్ కథనం ప్రకారం స్థానిక మోడల్ స్కూల్‌లో చదువుతున్న దుర్గి గ్రామానికి చెందిన 9వ తరగతి విద్యార్థులు శుక్రవారం సాయంత్రం స్కూల్ ముగిసినా ఇంటికి రాకపోవటంతో తల్లిదండ్రులు, స్కూల్ ప్రిన్సిపాల్‌కు ఫోన్ చేశారు. విద్యార్థులు ఇళ్లకు రాలేదని చెప్పారు. దీంతో ఆయనతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన ఎస్‌ఐ శివ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిపారు. కారంపూడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జయకుమార్ నేతృత్వంలో పోలీసులు బృందాలుగా ఏర్పడి విద్యార్థులు పిడుగురాళ్ళ సమీపంలో ఉన్నట్టు నిర్ధారించుకుని వారి ఆచూకీ తెలుసుకొని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం స్థానిక పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చి విద్యార్థులను తల్లిదండ్రులకు అప్పగించారు. దీంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



విద్యార్థులను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న దృశ్యం

కాపునేస్తం.. ఆపన్నహస్తం



కాపు నేస్తం నమూనా చెక్కు అందజేస్తున్న జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

- జిల్లాలో 13,405 మందికి లబ్ధి
- రూ.20,10,75,000 మేర ప్రయోజనం
- హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు

నరసరావుపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వైఎస్సార్ కాపు నేస్తం పథకం ద్వారా 2023–24 ఏడాదికి జిల్లాలోని 13,405 మంది లబ్ధిదారులకు నాలుగో విడత రూ.20,10,75,000 మంజూరు చేసినట్లు జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం రాష్ట్రంలోని కాపు నేస్తం పథకం లబ్ధిదారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిడదవోలు నుంచి డీబీటీ ద్వారా నిధులు విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలు నుంచి జేసీతోపాటు లబ్ధిదారులు వీక్షించారు. అనంతరం నమూనా చెక్కును జేసీ లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంక్షేమమే ప్రభుత్వ నినాదమని పేర్కొన్నారు. 2020–21 నుంచి 2022–23 కాలంలో మూడు విడతలుగా జిల్లాలో 31,596 మంది లబ్ధిదారులకు రూ.47.39 కోట్లు అందజేసినట్టు వెల్లడించారు. కార్యక్రమంలో డీడీవో మహాలక్ష్మి, బీసీ కార్పొరేషన్ పీడీ దుర్గాభాయి, జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

మొక్కలు నాటడం, చెట్లు పెంచడం అందరి బాధ్యత

జిల్లా అటవీశాఖ అధికారి రామచంద్రరావు



మాట్లాడుతున్న రామచంద్రరావు

సత్తెనపల్లి: ఓజోన్ పొర విచ్ఛిన్నం కాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం, చెట్లు పెంచడంలో బాధ్యతగా ఉండాలని పల్నాడు జిల్లా అటవీశాఖ అధికారి రామచంద్రరావు సూచించారు. ఓజోన్ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలుర వసతి గృహంలో శనివారం హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం, ఓజోన్ పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ జాన్సన్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రామచంద్రరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్ననాటి నుంచే ఓజోన్ పరిరక్షణ ప్రాధాన్యం గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. భూమిపై జీవరాశి మనుగడకు ఓజోనే కారణమని చెప్పారు. సమస్త జీవకోటికి ఓజోన్ పొర రక్షణ కవచమని, దాన్ని కాపాడుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ బలిజేపల్లి రమాదేవి మాట్లాడుతూ ఓజోన్ పొర విచ్ఛిన్నం వల్ల ప్రజలు, జంతువులు, పక్షులు, చెట్లు అన్నిటిపై వ్యతిరేక ప్రభావం పడుతుందని తెలిపారు. హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కంచర్ల బుల్లిబాబు మాట్లాడుతూ వారసులకు ఆస్తులు ఇవ్వకపోయినా ఎలాగోలా బతికేస్తారు, కానీ ఆక్సిజన్ లేకపోతే బతకలేరని తెలిపారు. మొక్కలను నాటుదాం, ఆక్సిజన్ ఆస్తిగా ఇద్దాం అంటూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ముందుగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు స్మృతి వనంలో వావిలాల జయంతి వేడుకలు

సత్తెనపల్లి: స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మభూషణ్, సత్తెనపల్లి మాజీ శాసనసభ్యుడు వావిలాల గోపాలకృష్ణయ్య 118వ జయంతి వేడుకలు పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో గల వావిలాల స్మృతి వనంలో ఆదివారం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు మంత్రి అంబటి రాంబాబు కార్యాలయ వర్గాలు శనివారం ఒక ప్రకటనలో తెలిపాయి. వేడుకలకు మంత్రితో పాటు నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయులు, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మీ తులసీ, మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి తదితరులు హాజరవుతారని పేర్కొన్నాయి. కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, వైఎస్సార్ సీపీ అనుబంధ సంఘాల బాధ్యులు, వావిలాల అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరాయి.

నానో ఎరువులతో రైతులకు అధిక లాభాలు

ఇఫ్కో జనరల్ మేనేజర్ ఎం.జగన్‌మోహన్‌రెడ్డి


మాట్లాడుతున్న ఇఫ్కో సంస్థ జనరల్ మేనేజర్ జగన్‌మోహన్‌రెడ్డి

నరసరావుపేట: నానో యూరియా, డీఏపీల వాడకం వల్ల రైతులకు ఖర్చుతగ్గి అధిక లాభం చేకూరుతుందని ఇఫ్కో జనరల్ మేనేజర్ డాక్టర్ ఎం.జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రకాష్‌నగర్‌లోని జీడీసీసీ బ్యాంకు ఆవరణలో శనివారం నానో ఎరువులపై పీఏసీఎస్ ఉద్యోగులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. అర లీటరు బాటిల్ ఒక బస్తాతో సమానమని చెప్పారు. ఆ సంస్థ రాష్ట్ర మేనేజర్ టి.శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ నానో ఎరువుల వాడకం, పోషక విలువల గురించి ఉద్యోగులు తెలుసుకొని రైతులకు తెలియచెప్పాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ ఎరువుల వల్ల కాలుష్యం తగ్గడంతో పాటు వీటి ద్వారా పండిన పంటల్ని ఆహారంగా తీసుకోవడం ద్వారా ప్రజలకు సంపూర్ణమైన ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి, సహకార డీసీఏవో దేవిశెట్టి శ్రీనివాసరావు, సీఈవోలు, డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank

ఎ.ఆర్.ఎం బ్రాంచ్, గవర్నర్‌పేట, విజయవాడ-520002
ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. [illegible] 25.10.2023 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని [illegible]

ఇ-వేలం తేది & సమయం: 25.10.2023, ఉ॥ 10.30 గం.లకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిముషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 21.10.2023 సాయంత్రం గం॥ 4.30 నిII లోపు

క్ర. సం.	ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు బదిలీ చేయబడ్డాయి)	బకాయి మొత్తం	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ వైష్ణవి ఎంటర్‌ప్రైజెస్ [illegible] పార్టనర్లు: శ్రీ [illegible] శ్రీనివాసరావు, శ్రీమతి [illegible] & శ్రీ [illegible]	రూ. 2261.21 లక్షలు	ఆస్తి నెం-1: గుంటూరు జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం పంచాయితీ [illegible] డి.నెం. 364, [illegible] 7217/2009 [illegible] ఎ. 1.59 సెంట్ల భూమితో అందులోని భవనం మరియు ఇతర సివిల్ నిర్మాణాలు. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 159.75 లక్షలు	రూ. 15.98 లక్షలు
	ఆస్తి నెం-2: గుంటూరు జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం పంచాయితీ మరియు గ్రామం, డి.నెం. 364, శ్రీమతి [illegible] గారి పేరున గల ఎ. 1.59 సెంట్ల భూమిలో ఉంచిన మెషినరీ యావత్తు. ఆస్తి నెం.1 అనగా ఫ్యాక్టరీ భూమి మరియు బిల్డింగ్ అమ్మకం జరిగే ఆస్తి నెం.2 అనగా ప్లాంట్ మరియు మెషినరీ యొక్క అమ్మకమునకు జోడించి ఉంటుంది.			రూ. 86.37 లక్షలు	రూ. 8.63 లక్షలు
	ఆస్తి నెం.3: గుంటూరు జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం పంచాయితీ & గ్రామం, గ్రామ పంచాయితీ ఆఫీసు దగ్గర, డివిజన్ నెం. 209, [illegible] నెం. 2889/2012 [illegible] 44 సెంట్లు లేదా 2129 చ॥గజాల ఖాళీ భూమి మరియు [illegible] హద్దులు డీడ్ ప్రకారం.			రూ.42.30 లక్షలు	రూ. 4.23 లక్షలు
2	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ అరుణాచల్ కాటన్ ట్రేడర్స్ ప్రాతినిధ్యం [illegible] శ్రీ [illegible] సాంబశివరావు.	రూ. 354.57 లక్షలు	గుంటూరు జిల్లా, [illegible] డి నెం. 1053/1A1, సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 5030/2018 ప్రకారం [illegible] మొత్తం 4622.20 చ॥గజాలలో 3630 చ॥గజాల ఖాళీ భూమి. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 98.70 లక్షలు	రూ. 9.87 లక్షలు
3	చంద్రమౌళినగర్ బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ సూర్య బాలాజీ కాటన్ ట్రేడర్స్, పార్టనర్లు: శ్రీ [illegible] కోటేశ్వరరావు మరియు శ్రీ [illegible] వెంకటేశ్వర్లు మరియు మెసర్స్ [illegible] ట్రేడర్స్ ప్రొప్రయిటర్: శ్రీ [illegible] కోటేశ్వరరావు.	రూ. 1605.16 లక్షలు	ఆస్తి నెం-1: గుంటూరు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ డిస్ట్రిక్ట్, సత్తెనపల్లి సబ్-డిస్ట్రిక్ట్ & మున్సిపాలిటీ, శ్రీ వేణుగోపాలస్వామి గుడి వీధి [illegible] డి నెం.184-బి, డోర్ నెం. 20-03-38, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 8707/2008 తేది 24.10.2008 ప్రకారం శ్రీమతి [illegible] పేరున గల 68 చ॥గజాల స్థలంతో [illegible] 410 చ॥గజాలు [illegible] గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్ రెసిడెన్షియల్ బిల్డింగ్ యావత్తు. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 13.49 లక్షలు	రూ.1.35 లక్షలు
	ఆస్తి నెం-2: గుంటూరు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ డిస్ట్రిక్ట్, సత్తెనపల్లి సబ్-డిస్ట్రిక్ట్ & మున్సిపాలిటీ, వార్డు నెం.5, కొత్త డోర్ నెం. 20-04-64, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1212/1996 తేది 19.12.1996 ప్రకారం శ్రీమతి [illegible] పేరున గల 125 చ॥గజాల స్థలంతో ఒక్కో అంతస్తుకు 880 చ॥అ॥లు కలిగిన [illegible] గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్ రెసిడెన్షియల్ బిల్డింగ్ యావత్తు. హద్దులు డీడ్ ప్రకారం.			రూ. 38.00 లక్షలు	రూ. 3.80 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం: 18.10.2023, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥4.00 గం॥ల వరకు. అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331011695

రిజర్వు ధరలో 10% ధరావత్తును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరాబ్యాంక్, ఎ.ఆర్.ఎం, విజయవాడ బ్రాంచ్ వారి ఖాతా నెం. 209272434, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0006682 కు తేది: 21.10.2023, సా॥ 4:30 గం.ల లోపుగా చెల్లించవలెను.
* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది.

తేది: 14.09.2023, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) .....విశ్వాసానికి మరోపేరు

సర్కిల్ శాస్త్రా సెంటర్
27-33-40, మొదటి అంతస్థు, గూడవల్లివారి వీధి, బీసెంట్ రోడ్ క్రాస్, గవర్నర్‌పేట, విజయవాడ - 520002.
ఫోన్ : 0866-2571633, 2571634, ఇ-మెయిల్: cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

[illegible] "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" [illegible]

ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు : మెస్సర్స్ శ్రీ [illegible] కాటన్ కార్పొరేషన్, ప్రాతినిధ్యం వహించు ప్రొ: శ్రీ కన్నెబోయిన హరిహరప్రసాద్, (ఖాతా నెం. 019500870011516, 019500IL00000482 & 019500EG00000151) డి.నెం. 10/987(1), [illegible] రోడ్డు, [illegible] దగ్గర, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా-522616
హామీదారులు: శ్రీ జి.భవాని శంకర్, శ్రీమతి మల్లేశ్వరి, ఎస్.వాన్.కె.మోహన్ సాయి. — బ్రాంచ్ ఆఫీస్ : స్టేషన్ రోడ్, గుంటూరు (019500)
డిమాండ్ నోటీసు తేది : 31.05.2022 ప్రకారం తేది.30.06.2023 నాటికి బకాయి రూ.3,86,16,180/- [illegible] మరియు తేది.31-05-2022 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు [illegible] మినహాయించబడును).
స్వాధీనపరుచుకున్న తేది : 08.08.2022

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 04.10.2023, సాయంత్రం 4 గం॥ల లోపు	బిడ్ పెంపుదల మొత్తం రూ.50,000/-

ఇ-వేలం తేది, సమయం 05-10-2023 ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు

సెక్యూరిటీ / ఆస్తి వివరాలు మరియు ఆస్తి యజమాని/తనఖాపెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర రూ.	బయానా (ఇఎమ్‌డి)
తేది.06-01-2014 నాటి డాక్యుమెంట్ నెం.231/2014 ప్రకారం శ్రీ కన్నెబోయిన హరిహరప్రసాద్, తండ్రి కన్నెబోయిన రామారావు గారి పేరున గల ఆస్తి : గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, సుద్దపల్లి డొంక రోడ్డు, [illegible] డి.నెం.713 లోని 492.60 చ॥గ॥లు లేదా 411.81 చ॥మీ॥లు విస్తీర్ణంలో గల భూమి యావత్తు ఆస్తికకు హద్దులు: తూర్పు: [illegible] గారి ఆస్తి 56.60 అ॥లు, దక్షిణం: కన్నెబోయిన విజయలక్ష్మి మరియు అంక నాగలక్ష్మి గారి ఆస్తి 81.03 అ॥లు, పడమర: 30.00 అ॥లు వెడల్పు రోడ్డు 63.08 అ॥లు, ఉత్తరం: [illegible] గారి ఆస్తి 81.03 అ॥లు.	రూ. 28.50 లక్షలు	రూ. 2.85 లక్షలు
తేది.26-07-2013 నాటి డాక్యుమెంట్ నెం.4494/2013 ప్రకారం శ్రీమతి కన్నెబోయిన మల్లేశ్వరి, భర్త: రామారావు గారి పేరున గల ఆస్తి : గుంటూరు జిల్లా, చిలకలూరిపేట మున్సిపాలిటీ & మండలం, [illegible] వీధి, డోర్ నెం.7-186-2, బ్లాక్ నెం.07, డి.నెం.56/1లోని 96.94 చ॥గ॥లు లేదా 81.04 చ॥మీ॥లు విస్తీర్ణంలో గల భూమి మరియు నివాసిత భవనము యావత్తు ఆస్తికకు హద్దులు: తూర్పు: [illegible] గారి ఆస్తి 22.00 అ॥లు, దక్షిణం: [illegible] మరియు ఇతరుల ఆస్తి 39.80 అ॥లు, పడమర: [illegible] ఆస్తి 22.00 అ॥లు, ఉత్తరం: 8.00 అ॥ల వెడల్పు రోడ్డు 39.80 అ॥లు.	రూ. 15.50 లక్షలు	రూ. 1.55 లక్షలు

ఇ-వేలం నియమ నిబంధనలు :
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి [illegible] అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3. [illegible]
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ http://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో [illegible] తేది.05-10-2023, ఉదయం గం.11-00 ల నుండి సాయంత్రం గం.4-00 ల వరకు నిర్వహించబడును.
5. [illegible] https://www.ibapi.in , https://eprocure.gov.in/epublish/spp, http://www.mstcecommerce.com/ , www.pnbindia.in వెబ్‌సైట్లను చూడవలెను.

తేది : 15-09-2023, ప్రదేశం : విజయవాడ — సర్ఫేసి చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన — సం/-అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్
